క్లుప్తంగా...

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

సనత్‌నగర్: సీతాఫల్‌మండి సబ్‌స్టేషన్ పరిధిలోని శ్రీనివాసనగర్, నామాలగుండు ఫీడర్ల మరమ్మతుల కారణంగా సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ ఆదినారాయణ రావు ఓ ప్రకటనలో తెలిపారు.

- ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు మార్కండేయనగర్, ఫ్రై డే మార్కెట్, ఎస్‌ఆర్ హాస్పిటల్, రాఘవ గార్డెన్, ఉప్పర్ బస్తీ, బాపన్‌బస్తీ.
- మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 6 గంటల వరకు నామాలగుండు, వెంకటేశ్వర టెంపుల్, పద్మాగ్యాస్, అన్నానగర్, కింది బస్తీ, నెహ్రూ హైస్కూల్ ప్రాంతాల్లో విద్యుత్ ఉండదన్నారు.

ఓయూ విద్యార్థికి పాము కాటు



ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియాలో యూనివర్సిటీ పీహెచ్‌డీ విద్యార్థి విష్ణు, పాము కాటుకు గురయ్యాడు. బుధవారం రాత్రి 9 గంటల సమయంలో ఎన్‌ఆర్‌ఎస్ హాస్టల్ మెట్ల వద్ద నిల్చుని మాట్లాడుతుండగా అక్కడ ఉన్న పొదల్లోంచి కట్లపాము వచ్చి విష్ణు కాలిపై కరిచింది. గమనించిన విష్ణు తోటి విద్యార్థులకు చెప్పడంతో హుటాహుటిన గాంధీ ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స అందిస్తున్నారు.

హన్మంతరావు మరణం బాధాకరం

● మంత్రి తలసాని

పద్మారావునగర్: బన్సీలాల్‌పేట్ డివిజన్ హమాల్‌బస్తీ నాయకులు, బీఆర్‌ఎస్ కార్యకర్త హన్మంతరావు బుధవారం మరణించాడు. ఆయన మరణవార్త తెలియగానే మంత్రి తలసాని హమాల్‌బస్తీకి విచ్చేసి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బీఆర్‌ఎస్ పార్టీ మంచి నాయకున్ని కోల్పోయిందన్నారు. ఎంతో సౌమ్యుడిగా పేరు తెచ్చుకొని బస్తీలో ప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తిగా హన్మంతరావు ఆకస్మిక మరణం బాధాకరమన్నారు. శ్యామ్, రవి, మహేష్, సురేష్, మేకల సారంగపాణి హన్మంతరావు మృతదేహానికి నివాళులర్పించారు.

మందుబాబుల హల్‌చల్

అమీర్‌పేట: బల్కంపేట ఎల్లమ్మ కల్యాణం సందర్భంగా మందుబాబులు రెచ్చిపోయారు. అర్ధరాత్రి వరకు రోడ్లపై సంచరిస్తూ మహిళా భక్తులను భయాందోళనకు గురి చేశారు. సౌండ్ సిస్టమ్ వద్ద నృత్యాలు చేస్తున్న సమయంలో ఇరు వర్గాలు గొడవ పడి బీరు బాటిళ్లతో ఒకరిపై ఒకరు దాడులకు తెగపడ్డారు. ఈ ఘటనలో ఇద్దరి యువకుల తలలు పగిలిపోయాయి.

'ప్రొటోకాల్ పాటించని ఈఓ మనోహర్‌రెడ్డి'



చీర సుచిత్ర శ్రీకాంత్

బన్సీలాల్‌పేట్: సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళీ దేవాలయం ఈవో మనోహర్ రెడ్డి ప్రొటోకాల్ పాటించకుండా అవమానిస్తున్నారని కార్పొరేటర్ చీరసుచిత్రశ్రీకాంత్ ఆరోపించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజల ఓట్లతో గెలిచిన ప్రజాప్రతినిధి అయిన తనకు ఏమాత్రం గౌరవం ఇవ్వడం లేదని ఓ ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం దేవాలయంలో నిర్వహించిన పూజకు హాజరైన మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కార్యక్రమానికి తనకు సమాచారం లేదన్నారు. తాను ప్రాతినిథ్యం వహిస్తున్న రాంగోపాల్‌పేట్ డివిజన్‌లోని మహంకాళీ దేవాలయంలో ఏ మాత్రం ప్రొటోకాల్ పాటించడం లేదని ఈ విషయమై దేవాదాయ శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానన్నారు.

డాక్టర్ సుబ్బారావుకు అత్యుత్తమ అవార్డు



లాలాపేట: ఐసీఎంఆర్–జాతీయ పోషకాహార సంస్థ(ఎన్‌ఐఎన్) న్యూట్రీషన్ ఇన్ఫర్మేషన్, కమ్యూనికేషన్ అండ్ హెల్త్ ఎడ్యుకేషన్ విభాగం హెడ్ డాక్టర్ సుబ్బారావు గుజరాత్ సైన్స్ అకాడమీ బుటీ ఫౌండేషన్–జీఎస్‌ఏ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ అవార్డు విజ్ఞాన శాస్త్రాన్ని ప్రాచుర్యంలోకి తీసుకురావడంలో వారు చేసిన కృషికి గాను ఎంపికయ్యారు. సైన్స్ అండ్ టెక్నాలజీని భవిష్యత్‌లో ప్రజలకు అవగాహన కల్పించడం, సైన్స్‌పట్ల ఆసక్తిని రేకెత్తించడం దీని ముఖ్య ఉద్దేశం. గుజరాత్ సైన్స్ అకాడమీ ఆధ్వర్యంలో బుటీ ఫౌండేషన్ ద్వారా ప్లాస్మా ఫిజిక్స్‌లో అంతర్జాతీయ ప్రఖ్యాతి పొందిన ప్రొఫెసర్ బిమ్లా బుటీ పేరుతో ఈ అవార్డును ఏర్పాటు చేశారు. సైన్స్ కమ్యూనికేషన్‌లో ప్రముఖ ఉపన్యాసాలు, ప్రచురణలు, పుస్తకాలు, వ్యాసాలు, వీడియో ప్రదర్శనల రూపంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారిని ఈ అవార్డు ప్రదానం చేశారు. డా.సుబ్బారావు ఈ అంశాలపై పరిశోధనలు చేస్తున్నారు. దీనిపై 80 పబ్లికేషన్స్, 10 పుస్తకాలను ప్రచురించారు.



యోగాసనాలు చేస్తున్న రైల్వే అధికారులు, ఉద్యోగులు



జ్యోతి ప్రజ్వలన చేసిన యోగా దినోత్సవాన్ని ప్రారంభిస్తున్న నటుడు సుమన్

ఆరోగ్యానికి ఉపయోగం

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం సికింద్రాబాద్, సనత్‌నగర్, కంటోన్మెంట్ జోన్లలో ఘనంగా నిర్వహించారు. వివిధ పార్టీల నాయకులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో పాల్గొని యోగాసనాలు వేశారు. పలు కాలేజీలు, పాఠశాలల్లో విద్యార్థులు వేసిన ఆసనాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. యోగా చేయటం అలవాటు చేసుకోవాలని నిత్యం ఆసనాలు వేస్తే ఎలాంటి రోగాలు దరిచేరవన్నారు.

–సికింద్రాబాద్, సనత్‌నగర్, కంటోన్మెంట్ జోన్ల బృందం



మెట్లబావి ఆవరణలో ఆసనాలు వేస్తున్న యోగా సాధకులు



బేగంపేట కంట్రీక్లబ్‌లో..



సనత్‌నగర్ నవవనాల పార్కులో..



తుకారాంగేట్ కొండారెడ్డి పార్కులో యోగా చేస్తున్న దృశ్యం



యోగా గురువు నర్సింహారెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం



యోగా చేస్తున్న సాధకులు, వైద్య విద్యార్థులు



బౌద్ధనగర్‌లో యోగాసనాలు వేస్తున్న దృశ్యం



యోగా దినోత్సవంలో పాల్గొన్న ఫైట్ మాస్టర్ రామ్ లక్ష్మణ్



విద్యార్థులతో కలిసి యోగా చేస్తున్న కార్పొరేటర్ కొంతం దీపిక



భారతీయ యోగా సంస్థాన్ ఆధ్వర్యంలో..



ధ్యానయోగం సర్టిఫికెట్లు ప్రదానం చేస్తున్న కార్పొరేటర్ కొలను లక్ష్మీబాల్‌రెడ్డి



ఓయూలో..



పద్మారావునగర్ పార్కులో..






వైభవం.. రథోత్సవం

బల్కంపేట ఎల్లమ్మ కల్యాణ మహోత్సవాల్లో భాగంలో చివరి ఘట్టమైన రథోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ రథంకు గుమ్మడికాయతో దిష్టి తీసి ఊరేగింపును ప్రారంభించారు. కోలాటం, గిరిజనుల సంప్రదాయ నృత్యాలు, పోతరాజు, శివసత్తుల విన్యాసాలు అలరింపజేశాయి.

- సనత్‌నగర్





అన్ని మతాల సంస్కృతులకు గౌరవం

మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

సనత్‌నగర్: అన్ని మతాల ఆచారాలు, సంస్కృతులను రాష్ట్ర ప్రభుత్వం గౌరవిస్తుందని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం సికింద్రాబాద్‌లోని ఉజ్జయినీ మహంకాళి అమ్మవారి ఆలయంలో ఆధ్యాత్మిక దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో లోక కల్యాణార్థం నిర్వహించిన శాంతియాగం, చండీహోమం, పూర్ణాహుతిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రధానంగా నగరంలో వివిధ భాషలు, వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు నివసిస్తున్నారని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు బోనాలు, గణేష్ నవరాత్రులు, రంజాన్, క్రిస్మస్ తదితర పండుగలను ప్రభుత్వం ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా నిర్వహిస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. ఆలయాలు, మసీదులు, చర్చిల అభివృద్ధికి అవసరమైన నిధులను ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ కృష్ణ, ఈఓ మనోహర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ అరుణగౌడ్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



ఆధ్యాత్మిక దినోత్సవంలో పాల్గొన్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

పాత పింఛన్ విధానం అమలు చేసే వారికే కార్మికుల మద్దతు

అడ్డగుట్ట: పాత పింఛన్ విధానం అమలు చేసే వారికే రైల్వే కార్మికుల మద్దతు ఉంటుందని మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సీహెచ్. శంకర్ రావు అన్నారు. నూతన పింఛన్ విధానం రద్దు చేసి పాత విధానం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం సికింద్రాబాద్ డివిజన్ కార్యదర్శి రవీందర్ ఆధ్వర్యంలో సంచాలన్ భవన్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్ రావు మాట్లాడుతూ.. కార్మికులకు పింఛన్ లేకపోవడంతో పదవీవిరమణ తర్వాత జీవనం అగమ్యగోచరంగా మారుతుందన్నారు. దశలవారీగా చేసిన ప్రజల ఉద్యమాలకు ఫలితంగా కొన్ని రాష్ట్రాల్లో పాత పింఛన్ విధానం అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధం అయ్యాయని, అదే మాదిరి రైల్వే కార్మికులకు పాత పింఛన్ విధానం అమలు చేయాలన్నారు. ధర్నాలో ఉదయ్ భాస్కర్, వరప్రసాద్, ఖాజాబాబా, కృష్ణ, పద్మావతి, చిలుక స్వామి, స్వరూప, యుగంధర్, నర్సింహారెడ్డి, రాజేందర్, అంజయ్య పాల్గొన్నారు.



సంచాలన్ భవన్ ఎదుట ధర్నా చేస్తున్న మజ్దూర్ యూనియన్ నాయకులు

అమరుల కుటుంబాలకు సముచిత స్థానం కల్పించాలి



మాట్లాడుతున్న నానునాయక్

లాలాపేట: ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో అసువులు బాసిన అమరుల కుటుంబాలకు సముచితమైన స్థానం కల్పించాలని తెలంగాణ ట్రేడ్ యూనియన్ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నానునాయక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం తార్నాకలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అసెంబ్లీ ఎదుట ఏర్పాటు చేసిన అమరవీరుల స్తూపం ప్రారంభోత్సవం చేయడాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు. తెలంగాణ ఉద్యమం ప్రారంభించినప్పుడు కేసీఆర్ వద్ద ఉన్న నలుగురు వ్యక్తుల్లో మోతే శోభన్‌రెడ్డి ఒకరని పేర్కొన్నారు. ఉద్యమకారునిగా నాటి నుంచి నేటి వరకు కేసీఆర్ వెన్నంటే ఉన్నారని వివరించారు. మోతే శోభన్‌రెడ్డి సోదరుడు మోతే రాంరెడ్డి తన అన్న శోభన్‌రెడ్డి ఉద్యమ నేపథ్యాన్ని, ఆనాటి ప్రభుత్వం అతనిపై పెట్టిన తప్పుడు కేసులకు మనస్తాపం చెందిన తన మరణంతో అయినా తెలంగాణ రావాలని ఆకాంక్షిస్తూ 2013 జూలై 17న తెలంగాణ రాష్ట్రం కోసం ఆత్మహత్య చేసుకున్నాడు. అలాంటి ఉద్యమనేపథ్యం ఉన్న మోతే శోభన్‌రెడ్డికి ఇప్పటి వరకు బీఆర్‌ఎస్‌లో సరైన గుర్తింపు దక్కలేదన్నారు. ఈ సారైన సీఎం కేసీఆర్ అమరుల కుటుంబానికి చెందిన మోతే శోభన్‌రెడ్డికి ఎమ్మెల్యే టికెట్టు కెటాయించాలని నానునాయక్ కోరుతున్నారు.

PUBLIC NOTICE

The general public is here by informed that My Client Sri M.E.Chinni Krishna S/o. Late M.S.Ekambaram, aged 74 years, Occ: business, R/o. H.No.12-13-1248, Plot No.10/14, Street No.8, Tarnaka, Secunderabad, Telangana State. The Schedule of Property is originally belong to the father of my client by name M.S.Ekambaram and after the death of my client's father and mother by name Sakuntala the Schedule of Property is devolved into my client along with his brothers i.e., 1. M.E Krishna Kumar 2. M.E.Sai Kumar through a Partition occured in between my client, his brothers and also his sisters. The Schedule of Property was purchased by his father M.S.Ekambaram through a Original Registered Sale Deed No.316/1957, dated 07-02-1957 with the SRO, Hyderabad(DRO) were lost while my client was travelling towards Bowenpally.

If any person/s, found /traced the above said Original Document will be handed over to my office address or to my client. If any person/s, Financial Institutions, Banks having any right title, claim or objections in respect of below mentioned property may Contact the undersigned within Seven (7) days from the date of publication of this notice with documentary evidence to substantiate their claim. After the expiry of Seven Days period no claim or whatsoever shall be entertained.

SCHEDULE OF PROPERTY

All that the Plot No. 10/14, admeasuring 248.44 Sq.Yds in sy.No. 17/Old situated at Tarnaka, Secunderabad, and bounded by: NORTH: Plot No. 9, SOUTH: Private Road, EAST: Plot No. 10/15, WEST: Plot No. 10/13

Sd/- CHANDRA SEKHAR SUNKU
ADVOCATE
H.No. 83-191/136 (188/C), Vengal Rao Nagar Colony, Hyderabad-500 038. Ph No. 9247408839

ప్రొ. జయశంకర్ ఆశయాలు అనుసరణీయం



జయశంకర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న శ్రీలతాశోభన్‌రెడ్డి



నివాళి అర్పిస్తున్న కార్పొరేటర్ హేమలత

రసూల్‌పురా: తెలంగాణ రాష్ట్ర సాధనలో తన జీవితాన్ని అంకితం చేసిన ప్రొ. జయశంకర్ ఆశయాలు అనుసరణీయమని నివేదిత అన్నారు. ఆచార్య జయశంకర్ వర్ధంతి సందర్భంగా బుధవారం బొల్లారంలోని ఆయన విగ్రహానికి ఆమె బీఆర్‌ఎస్ నేతలతో కలిసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నివేదిత మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల ఆకాంక్షను ప్రపంచానికి చాటి చెప్పిన తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్ అని అన్నారు. సీఎం కేసీఆర్ తెలంగాణ ఉద్యమానికి ప్రొ. జయశంకర్ స్ఫూర్తి ప్రదాత అని కొనియాడారు. మార్కెట్ మాజీ చైర్మన్ శ్రీనివాస్, సంతోష్, నారాయణ, శంకర్, రాము పాల్గొన్నారు.

అడ్డగుట్టలో..

అడ్డగుట్ట: తెలంగాణ రాష్ట్ర సాధనే ఊపిరిగా బతికిన వ్యక్తి ప్రొ. జయశంకర్ అని కార్పొరేటర్ ప్రసన్నలక్ష్మి పేర్కొన్నారు. జయశంకర్ వర్ధంతి సందర్భంగా బుధవారం అడ్డగుట్టలో ఆయన చిత్రపటానికి కార్పొరేటర్ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, సత్తయ్య, శ్రీనివాస్‌గౌడ్, వసంత, మనోహర్, పొన్నాల రాజు, రవి, గౌస్, మహ్మద్, గోపి, అయోధ్య, ప్రవీణ్ పాల్గొన్నారు.

బన్సీలాల్‌పేట్: ప్రొ. జయశంకర్ వర్ధంతి పురస్కరించుకుని బుధవారం న్యూబోయిగూడలోని ఆయన విగ్రహానికి ఉద్యమకారులు రాజేందర్ ఆధ్వర్యంలో కార్పొరేటర్ హేమలత, నాయకులు ప్రేమ్, రాజు, దేవేందర్ నివాళులర్పించారు.

లాలాపేటలో..

లాలాపేట: తెలంగాణ రాష్ట్ర సాధన కోసం గల్లీ నుంచి ఢిల్లీ దాకా అందరిని ఏకంచేసి ముందుండి నడిపించిన మహనీయుడు ప్రొ. జయశంకర్ అని డిప్యూటీ మేయర్ మోతే శ్రీలతా శోభన్‌రెడ్డి అన్నారు. జయశంకర్ వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం లాలాపేటలోని ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను ఎలుగెత్తి చాటిన జయశంకర్ తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచిపోయారన్నారు. మోతే శోభన్‌రెడ్డి, సునీల్, నాగేశ్వర్‌రావు గౌడ్, మల్లికార్జున్, వనజ, పద్మ పాల్గొన్నారు.



అడ్డగుట్టలో..

ఎఫ్ఓబీ ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయాలి



తార్నాకలో ఎఫ్ఓబీని పరిశీలిస్తున్న శ్రీలతాశోభన్‌రెడ్డి

లాలాపేట: తార్నాకలోని సెయింట్ ఆన్స్ స్కూల్ వద్ద ఏర్పాటు చేసిన ఫుట్ ఓవర్ బ్రిడ్జిని ఈ నెల 23న అందుబాటులోకి తీసుకొస్తామని జీహెచ్‌ఎంసీ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలతా శోభన్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆమె సంబంధిత అధికారులతో కలిసి ఎఫ్ఓబీని పరిశీలించారు. ఎఫ్ఓబీ నిర్మాణం పూర్తయి 6 నెలలు గడుస్తున్నా అందుబాటులోకి రాలేదు. గతంలో ఫిబ్రవరి 2న ప్రారంభోత్సవం కోసం ఏర్పాట్లు సైతం చేశారు కానీ చివరి నిమిషంలో వాయిదా పడింది. స్థానికుల నుంచి వస్తున్న వరుస ఫిర్యాదులతో ఎట్టకేలకు ఈ నెల 23న ప్రారంభించేలా ఏర్పాట్లు చేయాలని డిప్యూటీ మేయర్ సూచించారు.

The Catholic Co-operative Urban Bank Ltd.
Regd No : TS 1450
1St Floor, Sharat Complex, beside St. Mary's Basilica church, Adj to Vijaya Diagnostic Centre, Secunderabad - 500003
Ph : 27702129, 27702130, Email: ceo@catholicbank.co.in

NOTICE

Notice is hereby given that the Annual General Body meeting of the Shareholders of The Catholic Co-operative Urban Bank Ltd., will be held at 5.00 P.M on Saturday the 8th July, 2023 in the premises of Amruthavani building, beside St.Patrick's School, Sebastian road, Secunderabad to transact the following business :-

1. To approve / ratify the Agenda items of the AGMs held on 19.03.2022, 27.09.2022 & 18.03.2023.
2. To ratify the admission of members, allotment of additional shares, transfer of shares, refund of share capital during the period from 01.03.2023 to 31.05.2023 and also to renew the membership with the Bank.
3. To ratify all loans and advances sanctioned from 01.03.2023 to 31.05.2023.
4. To ratify all investments/ withdrawals / loans raised from 01.03.2023 to 31.05.2023.
5. To review and note all Non performing loans (NPAs) and overdue advances as on 31.03.2023.
6. To ratify all the expenses from 01.03.2023 to 31.05.2023.
7. To approve one time settlement / write off accounts if any, from 01.03.2023 to 31.05.2023.
8. To consider and adopt the Annual report for the Fin. Year 2022-23 together with the Chairman's report.
9. To consider and adopt the audit certificate and report of audited accounts by statutory auditor for the year 2022-2023
10. To approve the Annual budget estimates for F.Y 2023-24.
11. To approve the appropriations of Net Profit for F.Y 2023-24.
12. To approve change of address of the registered office under Bye -law No.2.
13. To approve amendment of Bye -law No.3 of Area of operation.
14. To declare dividend for the F.Y ended March 2023.
15. To consider any other subject that may be placed before the General body with the approval of the Chairman.

Place : Secunderabad
Date : 17.06.2023

By order of the Board of Directors
Sd/- Chairman

NOTE:
1. Members are requested to submit their ID or membership number.
2. **As per bye-law No. 43:** Any dividend remaining undrawn for three years after having been declared shall be forfeited and shall be carried to the Reserve Fund of the Bank.
3. Members are requested to kindly update KYC for their membership.

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
9912220378
9912220379